**అపొస్తలుడైన పౌలు**

# థెస్సలొనీకయులకు వ్రాసిన మొదటి పత్రిక

ఈ పత్రిక కూడా పౌలుచే వ్రాయబడినదని వేదపండితులు నిశ్చితాభిప్రాయం. పౌలు దీనిని థెస్సలొనీకలోని విశ్వాసులను ఉద్దేశించి, వారి క్రైస్తవ విశ్వాసమును బలపరచుటకు క్రీస్తు రెండవ రాకడను గూర్చి వారికి దృడపరచెను. పౌలు దీనిని కొరింథు పట్టణము నుండి క్రీ॥శ॥ 50-52 సం॥రముల మధ్యకాలంలో వ్రాసి ఉండవచ్చును.

**థెస్సలొనీకయులకు వ్రాసిన మొదటి పత్రిక-అనుక్రమణిక**

| అధ్యా. వచ | పాఠ్య సారాంశము |
|---|---|
| 1:1-5 | శుభవచనములు-కృతజ్ఞతాస్తుతి |
| 1:6-10 | పరిశుద్ధాత్మ వలన కలుగు ఆనందము |
| 2:1-6 | పౌలు తన అపొస్తలత్వమును కాపాడుకొనుట |
| 2:7-12 | దేవునికి తగినట్టుగా మీరు నడచుకొనవలెను |
| 2:13-16 | శ్రమలను గూర్చిచెప్పుట |
| 2:17-20 | థెస్సలొనీకయుల యెడల పౌలుకున్న శ్రద్ధ |
| 3:1-5 | తిమోతి సేవకై పంపబడుట |
| 3:6-10 | మీరు ప్రభువునందు స్థిరముగా నిలిచితిరా మేమును బ్రతికినట్టే |
| 3:11-13 | మనుష్యులందరి యెడలను ప్రేమలో అభివృద్ధి పొందవలెను |
| 4:1-8 | అభ్యాస సిద్ధమైన హెచ్చరికలు |
| 4:9-12 | సహోదర ప్రేమను గూర్చి |
| 4:13-8 | మృతుల విషయములో నిరీక్షణలేని ఇతరులవలె దుఃఖపడకుండవలెను |
| 5:1-11 | ప్రభువు రెండవ రాకడ |
| 5:12-22 | నానావిధహెచ్చరికలు-ముగింపు మాటలు |
| 5:23-28 | సహోదరులందరికిని ఈ పత్రిక చదివి వినిపింపవలెను |

# థెస్సలొనీకయులకు వ్రాసిన మొదటి పత్రిక 1వ అధ్యాయము

**శుభవచనములు కృతజ్ఞతాస్తుతి**

తండ్రియైన దేవుని యందును ప్రభువైన యేసుక్రీస్తు నందును ఉన్న థెస్సలోనీకయుల సంఘమునకు పౌలును సిల్వానును, తిమోతియును శుభమని చెప్పి వ్రాయునది. కృపయు సమాధానమును మీకు కలుగును గాక. 2. విశ్వాసముతో కూడిన మీ పనిని, ప్రేమతో కూడిన మీ ప్రయాసమును, 3. మన

ప్రభువైన యేసుక్రీస్తు నందలి నిరీక్షణతో కూడిన మీ ఓర్పును మేము మన తండ్రియైన దేవుని యెదుట మానక జ్ఞాపకము చేసికొనుచు మా ప్రార్థనలయందు మీ విషయమై విజ్ఞాపనము చేయుచు మీ అందరి నిమిత్తమును ఎల్లప్పుడును దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాము. 4. ఏలయనగా, దేవుని వలన ప్రేమింపబడిన సహోదరులారా, మీరు ఏర్పరచబడిన సంగతి అనగా మా సువార్త మాటతో మాత్రము గాక శక్తితోను పరిశుద్ధాత్మతోను సంపూర్ణ నిశ్చయతతోను మీ యొద్దకు వచ్చియున్న సంగతి మాకు తెలియును. 5 మీ నిమిత్తము మేము మీ యెడల ఎట్టివారమై యుంటిమో మీరెరుగుదురు. 6 పరిశుద్ధాత్మ వలన కలుగు ఆనందముతో గొప్ప ఉపద్రవమందు మీరు వాక్యము నంగీకరించి మమ్మును ప్రభువును పోలి నడుచుకొనిన వారైతిరి. 7 కాబట్టి మాసిదోనియలోను అకయలోను విశ్వాసులందరికిని మాదిరియైతిరి. ఎందుకనగా, మీ యొద్ద నుండి ప్రభువు వాక్యము మాసిదోనియలోను అకయలోను మ్రోగెను అక్కడ మాత్రమే గాక ప్రతి స్థలమందును 8 దేవుని యెడల ఉన్న మీ విశ్వాసము వెల్లడాయెను గనుక మేమేమియు చెప్పవలసిన అవశ్యము లేదు. 9 మీ యొద్ద మా కెట్టి ప్రవేశము కలిగెనో అక్కడి జనులు మమ్మును గూర్చి తెలియజెప్పు చున్నారు. 10 మరియు మీరు విగ్రహములను విడిచిపెట్టి, జీవము గలవాడును సత్యవంతుడునగు దేవునికి దాసులగుటకును దేవుడు మృతులలోనుండి లేపిన యేసు అనగా రాబోవు ఉగ్రత నుండి మనలను తప్పించుచున్న ఆయన కుమారుడైన యేసు, పరలోకము నుండివచ్చునని ఎదురు చూచుటకును మీరేలాగు దేవుని వైపునకు తిరిగితిరో ఆ సంగతి వారే తెలియజేయుచున్నారు.